## నేడు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

పన్‌టౌన్, కార్పొరేషన్, జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల్ని పరిష్కరించేలా సోమవారం కలెక్టరేట్‌లో, పోలీస్ కమిషనరేట్‌లో, జీపీఎంసీ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎం. అభిషిక్తకిశోర్, సీపీ శంఖబ్రతబాగ్చి, జీపీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో ఉదయం 10.00 గంటల నుంచి, జీపీఎంసీ ప్రధాన, జోనల్ కార్యాలయాల్లో, పోలీస్ కమిషనరేట్‌లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఫిర్యాదుల స్వీకరణ ఉంటుందన్నారు.


Canara Bank (కెనరా బ్యాంక్)

ప్రాంతీయ కార్యాలయం : విశాఖపట్నం-1
#9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

**బుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:

1) M/s (శ్రీ వెల్ల ఫర్నిచర్ హౌస్, ప్రొప్రయిటర్: ఎ. (శ్రీ ఇ. డి.నెం.37-12-68/3, ఫ్లాట్‌నెం.68, NGGO's కాలనీ, మురళీనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530007. (బుణగ్రహీత)

2) (శ్రీమతి (శ్రీలత అంధవరపు, భర్త: ఎ. శ్యామ్ సుందర్, డోర్ నెం.37-12-09, NGGO's కాలనీ, పిఅర్‌గార్డెన్స్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530007. (ప్రొప్రయిటర్)

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, మురళీనగర్ బ్రాంచ్ నుండి M/s (శ్రీ వెల్ల ఫర్నిచర్ హౌస్, ప్రొప్రయిటర్: శ్రీమతి (శ్రీలత అంధవరపు వారు పొందిన బుణసౌకర్యాల వివరములు:

| లోన్ వ్యవహారం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | తేది.28-05-2026 నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| టర్మ్ లోన్ A/c No. 170011327478 | 27/11/2023 తేదీన రూ.1,90,00,000/- | రూ. 1,48,93,479.25/- | 10.95% |

మీకు తనఖా పెట్టిన వస్తు / భవ్యతులతో వాసి ఇన్వెంటరీ సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును పెద్దముద్రలో మరియు ఆన్లైన్ ద్వారా పైన తెలిపిన బుణాలు / బుణసౌకర్యాలకు తగిన విధంగా పాలిసీ కల్పించబడినది. పేర్కొన్న నియమం నిబంధనల ప్రకారం తమ బుణాలను చెల్లించవలసిన పైన తెలిపిన మీరు పథమమైనంగా జూలై నెలకు బుణాల్లో, 28/05/2026 తేదీన సదర్భత్ అస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించండం. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.1,48,93,479.25 (అక్షరాల ఒక కోటి నలభై ఎనిమిది లక్షల తొంభై మూడు వేల నాలుగు వందల డెబ్బై తొమ్మిది రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) + దయిదు వడ్డీ, అర్థరుల తేదిని ముక్తమాయ చెల్లించవలసిందిగా కోరుచూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదర చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద ఆస్తి లేదా మీపై పట్టుకు మేము విరివిగా పాలించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ పెద్దముద్రలో తెలిపిన ఏ సెక్యూర్డ్ అస్తులతో ఏ రకంగాను వ్యవహరించకుండా మీరు నిరోధించబడుచున్నారు. సదర చట్టం మరియు/ లేదా జమలలో ఉన్న చట్టం క్రింద అభించే ఏవిధ ఇతర పాట్కుకు పిటాపంలో ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, నబీ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి తమకున్న కాలావ్యవధిని విరివిగానించి సూచించడమైనది. మా బ్రాంచ్ కార్యాలయ అందుబాటులోనే ఉన్న మీ చిరునామాకు తిరుగు రసీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / జామీను పుంచిన అస్తి యొక్క సంక్షిప్త వివరాలు దగిన పేర్కొనవలసినవి

ASSET ID 200007845644 : విశాఖపట్నం పరిధిలో మరియు దాగర్కానగర్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కపుదాల గ్రామం, NGGO'S కాలనీ, సర్వే నెం.14/3, ప్లాట్‌నెం.88 నందు విస్తీర్ణం 311.11 చదరపు లేదా 260.128 చదరపు గజాలు మరియు అందులో నిర్మించిన RCC భవనము, ఇందులో స్టిల్ట్ ప్లస్ టైప్ విస్తీర్ణం 1600 చదరపు, గ్రౌండ్ ప్లస్ వన్ విస్తీర్ణం 1650 చదరపు, మొదటి అంతస్తు విస్తీర్ణం 1650 చదరపు మరియు రెండవ అంతస్తు విస్తీర్ణం 1650 చదరపుతో డి నెం. 37-12-68/3(1), పాత అసెస్‌మెంట్‌నెం.69500/7402, ప్రస్తుత అసెస్‌మెంట్‌నెం.108623617 కో కలదు. ముతక్తు అస్తి హద్దులు: తూర్పు: స్లాట్‌నెం.89, దక్షిణం: 60 అడుల వెడల్పు గల రోడ్డు, పడమర: స్లాట్‌నెం.87, ఉత్తరం: స్లాట్‌నెం.109. కొలతలు: తూర్పు: 70.00 అడులు లేదా 21.33 మీటర్లు, దక్షిణం: 40.00 అడులు లేదా 12.19 మీటర్లు, పడమర: 70.00 అడులు లేదా 21.33 మీటర్లు, ఉత్తరం: 40.00 అడులు లేదా 12.19 మీటర్లు.

బైలిట్ హోల్డర్: శ్రీమతి (శ్రీలత అంధవరపు

తేది: 29.05.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## క్షతగాత్రులకు కేజీహెచ్‌లో వైద్యం

కేజీహెచ్ వద్ద క్షతగాత్రుల బంధువులతో మాట్లాడుతున్న మంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

పన్‌టౌన్, న్యూస్‌టుడే : గాజువాక సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాద మృతులతో బీభత్సం గాయపడిన క్షతగాత్రులు కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. ప్రమాదంలో గాయపడిన తొమ్మిది మందిని అత్యవసర విభాగానికి తరలించడంతో ఎముకలు, జనరల్ మెడిసిన్, సర్జరీ, న్యూరోసర్జరీ విభాగాలకు చెందిన వైద్యుల బృందం పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ఎం. శ్రీనివాసరావు (45), ఆర్. తనిత్ష (5), కనకరాజు(61), నివేదిత(7), ప్రశాంతి (31), శివసూర్యనారాయణరావు (41), కె. రామకృష్ణ (74), ఎస్. జిమ్మయ్య (50, బస్సు డ్రైవర్) కేజీహెచ్‌లో చికిత్స పొందుతుండగా, కె. లలిత(55)ను మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల ఆరోగ్య స్థితి నిలకడగా ఉందని, ఇద్దరికి మాత్రం సర్జరీ చేయాల్సిన అవసరం ఉందని వైద్యులు తెలిపారు.

★ బాధితులకు చేతులు, కాళ్లు, మెడ, తుంటి ఎముకల వద్ద గాయాలయ్యాయని, వారికి అవసరమైన ప్రాథమిక పరీక్షలతో పాటు, ఎక్స్‌రేలు, స్కానింగ్ పరీక్షలు చేసి ఆర్థో పెడిక్ వార్డుకు తరలించామని వైద్యులు వివరించారు. క్షతగాత్రుల ఆర్తనాదాలు, బంధువుల ఆందోళనతో ఆసుపత్రి ప్రాంగణం మార్మోగాయి.

★ రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కేజీహెచ్‌కు చేరుకుని బాధితులు, వారి కుటుంబీకులతో మాట్లాడి, ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

★ ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఐ. వాణి ఆధ్వర్యంలో ఉప పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ డి.రాధాకృష్ణ, ఆర్ఎంఓ డాక్టర్ బి.బంగారయ్య, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్, ఇతర వైద్యాధికారులు వైద్య సేవలు అందించారు.

**పరామర్శించిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్**

వైద్యులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ అభిషిక్తకిశోర్

★ కలెక్టర్ అభిషిక్తకిశోర్ ఉదయాన్నే కేజీహెచ్‌కు చేరుకుని బాధితులను పరామర్శించారు. వైద్యసేవలపై ఆరా తీసి, వైద్యులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారని, మటనాన్నలి లోనే ముగ్గురు మృతి చెందారన్నారు. క్షతగాత్రులైన వారికి వైద్యం అందిస్తున్నామన్నారు. బస్సులో ఇద్దరు డ్రైవర్లు ఉన్నారని, మధ్యలో డ్రైవర్ మార్పు జరిగిందన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

### రూ.5 లక్షల చొప్పున పరిహారం అందజేత

పన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని ఆదివారం కేజీహెచ్ ఆవరణలో పంపిణీ చేశారు. ఆర్. రాంబాబు(50, సాలూరు), ఆర్. రాధామాధవి(35, రాజమహేంద్రవరం), ఎల్. ఈశ్వరమ్మ (55, బొండపల్లి) కుటుంబీకులకు రూ.5 లక్షల చొప్పున పరిహార చెక్కులు అందించారు. ఆర్డీఓ శేషశైలజ, ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఐ.వాణి, ఆర్డీసీ ఆర్ఎం అప్పలనాయుడు, అడ్మిన్ బీఏ.రమణ, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మృతదేహాలకు పంచనామా నిర్వహించి, స్వస్థలాలకు తరలించారు.

★ ప్రమాద ఘటనపై రాష్ట్ర మంత్రులు అనిత, డోలా బీరాబ్రహ్మనేయస్వామి, సత్యకుమార్ యాదవ్, కింజరాపు అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబీకులకు సానుభూతి ప్రకటించారు.

మృతుల కుటుంబ సభ్యులకు పరిహారం అందజేస్తున్న ఆర్డీఓ శేషశైలజ, డాక్టర్ వాణి, తదితరులు

## ఐటీఐ క్లస్టర్‌కు నిధులు: ఎంపీ

ఎంపీపీకాలనీ, న్యూస్‌టుడే: పీఎం సేతు పథకం కింద ఐటీఐ క్లస్టర్‌కు రూ. 200.21 కోట్లతో ప్రాజెక్టు మంజూరు కావడం హర్షణీయమని ఎంపీ శ్రీభరత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో, కేంద్ర ప్రభుత్వం సహకారానికి ఇదొక నిదర్శనమని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్థికాలో మిత్తల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ఆధ్వర్యంలో విశాఖ ఐటీఐ క్లస్టర్‌ను మరింత ఆధునీకరించనున్నట్లు తెలిపారు. విశాఖ యువత భవిష్యత్తును ఇదెంతో ఉపయోగకరంగా మారనుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు మంజూరు చేసిన ప్రధాని మోదీకి, సంబంధిత కేంద్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడాకారుల సంక్షేమానికి కృషి

శిక్షకులకు గౌరవ వేతనం అందజేస్తున్న క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ అభిషిక్త కిశోర్, ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: క్రీడాభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం గోపాలపట్నంలోని ఇండోర్ కాంప్లెక్స్‌లో శాప్ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. దీనికి మంత్రితో పాటు కలెక్టర్ అభిషిక్త కిశోర్, ఎమ్మెల్యే పి.గణబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేదికపై మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో చెల్లించకుండా వదిలేసిన సుమారు రూ.50 కోట్ల ఇన్సెంటివ్స్‌ను కూటమి ప్రభుత్వం 800 మంది క్రీడాకారులకు చెల్లిస్తోందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన డీఎస్సీలో 430 మంది క్రీడాకారులు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని గుర్తుచేశారు. భవిష్యత్తు తరాల కోసం విశాఖ, తిరుపతి, అమరావతిని మూడు క్రీడా జోన్లుగా విభజించి మౌలిక వసతులు కల్పిస్తామని ప్రకటించారు. కలెక్టర్ అభిషిక్త కిశోర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో జరిగే ప్రతి క్రీడా పేదుకలో విశాఖ క్రీడాకారులు దేశానికి ప్రాతినిధ్యం వహించాలన్నదే లక్ష్యమన్నారు. అనంతరం పిల్లలకు శిక్షణ ఇచ్చిన కోచ్‌లకు గౌరవ వేతనాలు అందజేశారు. కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే గణబాబు నివాసంలో మాజీ ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్.హెచ్.జి. మహిళల సాధికారతే లక్ష్యం

సెర్ప్ అధికారులకు ల్యాప్‌టాప్ అందిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్) మహిళల ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా కూటమి సర్కారు ముందుకు సాగుతోందని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పెందుర్తి టీటీడీసీ సమావేశ మందిరంలో ఉత్తరాంధ్ర జిల్లాల డీఆర్‌డీఓ ఏడీలు, డీపీఎంలు, జిల్లా సమాఖ్య సభ్యులతో జరిగిన జీవన నోవెల్టి కార్యక్రమాల సమీక్షలో మంత్రి మాట్లాడుతూ ప్రతి స్వయం సహాయక సంఘాన్ని ఒక పారిశ్రామికవేత్త కుటుంబంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. బ్యాంకుల రుణ సదుపాయంతో మరింత పటిష్ఠంగా శాంతి భద్రతలు నిర్వహిస్తారన్నారు. ప్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రజలు సహకరించాలని కోరారు. నిందితులను అనకాపల్లి వద్ద అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామని చెప్పారు.

జులై నెలాఖరులోపు ప్రతి జిల్లాలో కనీసం 200 మంది మహిళా పారిశ్రామికవేత్తలు తయారయ్యేలా కృషి చేస్తున్నామన్నారు. మహిళలకు మాడ్రన్ లాండ్రీ, హెయిర్ సెలూన్, బ్యూటీ మేనేజ్‌మెంట్ వంటి శిక్షణ నిర్వహిస్తామన్నారు. పీఎం సూర్యమార్ యోజన ద్వారా సోలార్ విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. పాడి రైతుల కోసం పాలు, పాల ఉత్పత్తులు మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ అందిస్తామన్నారు. అర్హులైన మహిళలకు పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై పథకాల ద్వారా బీమా కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 85 లక్షల డ్వాక్రా సంఘాల సభ్యుల కోసం త్వరలోనే 'మన డబ్బులు - మన లెక్కలు' అనే యాప్ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. డ్వాక్రా మహిళలకు ఈ యాప్ ద్వారా అప్పు, పొదుపు వివరాలు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని పీడీ, పీఓ, ఎంపీఎంలకు ల్యాప్‌టాప్‌లు అందజేసే కార్యక్రమానికి మంత్రి శ్రీధరం చుట్టూరు. ఈ సమావేశంలో సెర్ప్ సీఈవో కరుణ వాకాటి, లైవ్‌హిలీహుడ్ డైరెక్టర్ శిశశంకర్ ప్రసాద్, హెచ్‌ఆర్ డైరెక్టర్ కల్యాణ చక్రవర్తి, ఆరు జిల్లాలకు చెందిన సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.

## గాయపడ్డ హోంగార్డుకు హోంమంత్రి పరామర్శ

వెంకటరమణను పరామర్శిస్తున్న హోంమంత్రి అనిత

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: పోలీసులకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కోరారు. విధులో ఉన్న పోలీసులపై దాడులు చేయడం బాధాకరమన్నారు. విశాఖ నగరంలోని లంకెలపాలెం మరిడిమాంబ ఆలయ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి విధులో ఉన్న హోంగార్డుపై ఓ వ్యక్తి కత్తితో దాడికి పాల్పడిన సంఘటనలో తీవ్రంగా గాయపడి షీలానగర్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హోంగార్డు కె.వెంకటరమణను ఆదివారం ఆమె పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ హోంగార్డు వెంకట రమణ కోలుకుంటున్నారని తెలిపారు. ప్రజల మద్దతు ఉంటేనే పోలీసులు మరింత ధైర్యంగా పనిచేయగలుగుతారని అన్నారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, డీసీపీ-3 అజిత వేజండ్ల, ఏసీపీ పి.వి.రమణ, ఇన్స్పెక్టర్ ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

## పోలిమేర దేవతకు భక్తజన నీరాజనం

సంప్రదాయబద్ధంగా మరిడమ్మ మహోత్సవం

అదివివరంలో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి సోదరి, అడివివరం గ్రామ పోలిమేర దేవత మరిడిమాంబ అమ్మవారి మహోత్సవం ఆదివారం మధ్యాహ్నం సంప్రదాయబద్ధంగా జరిగింది. మిట్ట మధ్యాహ్నం 12 గంటల సమయంలో అమ్మవారి పూజారి కుటుంబీకుడు లండ వెంకటరమణ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో చదరం పట్టు వద్ద విశేష పూజలు జరిగాయి. పూజారి అమ్మవారి ప్రతిమను శిరస్సున ధరించి దప్పుల మోతల నడుమ ఊరేగింపుగా తరలివచ్చారు. అమ్మవారిని పోలిమేరకు రాకుండా అడ్డుపుంటున్న దుష్టశక్తుల నుంచి రక్షణ కల్పిస్తూ గ్రామ యువత కర్రలతో అమ్మవారికి కవచంగా నిలిచారు. మందుకొండలో శేషేష మహిళా భక్తులు పండ్లు, ఫలహారాలు, సారెతో అమ్మవారి వెంట ఊరేగింపుగా సాగారు. దారి పొడవునా గ్రామస్థులు అమ్మవారికి పండ్లు, ఫలహారాలు సమర్పించి జలాభిషేకం చేశారు. పాత గోశాల దరి పోలిమేర వద్ద పూజారితో కలిసి మూడుసార్లు ప్రదక్షిణ చేశారు. శ్రీనివాసనగర్‌లోని ఆలయం వద్ద అమ్మవారిని కొలువుదీర్చడంతో అసలైన శ్రావణ పూనంగా ముగిసింది. రెండేళ్లకోసారి పైడితల్లి అమ్మవారి పండగకు ముందుగా మరిడమ్మ పండగ నిర్వహించడం గ్రామ ఆచారంగా వస్తోంది. జగన్నాథ పోలిమేరలో రాకు కాసి దుష్టశక్తులను గ్రామంలోకి ప్రవేశించకుండా కాపాడుతుందని భక్తుల విశ్వాసం.

## అట్టహాసంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం

మాట్లాడుతున్న పీఎంఆర్‌పీఎస్ కమిషనర్ తేజీభరత్

ఏయూ ప్రాంగణం, రామ్‌నగర్, న్యూస్‌టుడే: వీఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో సిరిపురంలోని బాలల ప్రాంగణంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం ఆదివారం అట్టహాసంగా జరిగింది. బాలల సందడి-సాంస్కృతిక కార్యక్రమాల పేరిట నిర్వహించిన కార్యక్రమాన్ని వీఎంఆర్‌పీఎస్ కమిషనర్ ఎన్.తేజీభరత్ ప్రారంభించి ప్రసంగించారు. బాలబాలికలను వారికి నచ్చిన అంశాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో తీర్చిదిద్దడానికి బాలవికాస తరంగిణి పేరిట ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలలకు చదువుతో పాటు ప్రావీణ్యతా అందించేలా వీఎంఆర్‌పీఎస్‌లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టేందుకు త్వరలో విధివిధానాలు రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొనే చిన్నారులకు నగరంలో వీఎంఆర్‌పీఎస్ నిర్వహణలో ఉన్న అన్ని మ్యూజియంలలో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్లు ప్రకటించారు. వివిధ బాలల సంరక్షణ కేంద్రాలకు చెందిన చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

వేదికపై ఆకట్టుకున్న ప్రదర్శన

## రైల్వే జోన్‌తో అభివృద్ధి పరుగులు

అచ్చెన్నాయుడు, రాష్ట్ర మంత్రి

పన్‌టౌన్, న్యూస్‌టుడే : ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష మేరకు ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు సోమవారం నుంచి విశాఖ వేదికగా ప్రారంభించి చదర చారిత్రక మట్టమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రైల్వేజోన్‌తో ఉత్తరాంధ్ర అభివృద్ధి మరింత పరుగులు పెడుతుందన్నారు. కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఫలితంగా జోన్ ఆవిర్భవించిందన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల విస్తరణ, కొత్త ప్రాజెక్టుల రూపకల్పన, సరకు రవాణా సామర్థ్యం పెంపు, పారిశ్రామిక పెట్టుబడులకు అవకాశాలు వస్తాయన్నారు. విశాఖ కేంద్రంగా రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామన్నారు. రైల్వేజోన్ సాధన వెనుక కేంద్ర మాజీ మంత్రి, దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు కృషి ఉందన్నారు.

## లారీ ఢీకొని ఆటోడ్రైవర్ దుర్మరణం

నరసింహమూర్తి (ప్రాతఫోటో)

ఎండాడ, న్యూస్‌టుడే: జీవనోపాధి కోసం వేకువజామున రోడ్డెక్కిన ఓ ఆటో డ్రైవరును లారీ రూపంలో మృత్యువు బలితీసుకుంది. ఆలేరుపేట సీఐ మల్లేశ్వరరావు వెల్లడించిన వివరాలిలా.. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం పెదనందిపల్లి గ్రామానికి చెందిన పెన గంటి నరసింహమూర్తి (34) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. ఆదివారం తెల్లవారుజామున దేవరాపల్లి నుంచి ఎండాడ (శ్రీరామకిశనగర్)కు ఆటోలో పర్యేచర్ సామగ్రి తీసుకుని బయలుదేరాడు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై జూపాల్యు మీదుగా ఎండాడ కూడలిలో యాటర్న్ తీసుకుంటుండగా మధురవాడ నుంచి నగరంలోకి వేగంగా వెళ్తున్న లారీ వెనుక నుంచి ఆటోను బలంగా ఢీకొట్టింది. ఆటోలో నుంచి రోడ్డుపై పడిన డ్రైవర్ తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.

## విద్యుదాఘాతంతో మహిళ మృతి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: మేడ మీద ఉన్న బరన్ పైపులను కిందకు దించే క్రమంలో విద్యుదాఘాతానికి గురై భారతి(46) అనే మహిళ మృతి చెందారు. ఈ సంఘటన పెదగంట్యాడ అళీకోనగర్‌లో ఆదివారం చోటుచేసుకుంది. సీఐ కామేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. అళీకోనగర్ రోడ్డు నంబరు 8లో బొంగు కృష్ణారావు, భారతి దంపతులు నివసిస్తున్నారు. భర్త న్యాయవాదిగా, వీరికి ఇద్దరు కుమార్తెలు. ఆదివారం మధ్యాహ్నం మేడ మీద ఉన్న పాత బరన్ పైపులను భారతి తన తల్లి సాయంతో కిందకు దించుతున్నారు. ఈ క్రమంలో విద్యుత్తు తీగలకు పైపులు తగలడంతో భారతి ఒక్కసారిగా షాక్‌కు గురై కుప్పకూలిపోయారు. ఆమె తల్లి త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. న్యూపోర్టు స్టేషన్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. సీఐ కామేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ఫైనేన్స్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్చుకో రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

REAL ESTATE

PLOT FOR SALE

BHEEMILI

Excellent DTCP approved. Ready to construct 265 Sq.Yds North facing Plot for Sale in Chippada, Bheemili. ✆ 9848873788.

JOBS

RAKSHA MANPOWER & SECURITY & HOUSE KEEPING SERVICES
We are hiring
Qlf: 10th to any graduation (M/F)
❖FRONT OFFICE & SYSTEM WORKS
❖SECURITY & HOUSEKEEPING (M/F)
❖MARKETING EXECUTIVES (M/F)
❖WAITERS (M/F)
Ph: 72071 77474
RTC Complex, Dwarakanagar, Vizag.

eENADU Classifieds

WALK-IN-INTERVIEW
A multi crore org. starts new Projects & new groups. Urgently wanted staff for main office, Seethammadhara, Vizag.
❖ PROJECT MANAGERS: 5 Posts (M/F)
❖ Asst. GENERAL MANAGERS: 10 Posts (M/F)
❖ P.R.O'S: 5 Posts (M/F)
❖ BRANCH DEVELOPMENT OFFICERS: 2 Posts (M/F)
❖ CLIENT SUPPORTING MANAGER: 1 Post (Only Female)
Qlf: Working Pres. at Sister Concern/ Pvt. Organisations from any dept.
MONTHLY PACKAGE Rs. 80,000/- to 2,40,000 (as per norms)
Decide above posts & packages depend on previous experience. Interviews ❖Office recruitment Board on: 1st, 2nd & 3rd June-26
Con: VISWESWARA RAO, DGM
9985461280

బ్యాటరీ షాప్‌లో పనిచేయుటకు helpers & సర్వీస్ బిల్లింగ్ చేయుటకు Tally person. PH 9366243211, 9848162613

ద్వారకానగర్ 2జీ స్టెర్లింగెట్‌లో చేయుటకు అనుభవం గల సౌత్ ఇండియన్/ ఫ్రైస్ అసిస్టెంట్ బక్స్, వెయిటర్స్ M/F, స్టెవర్డ్‌స్/గర్ల్స్ కావలెను. ✆ 9912462673.

Exp. వెయిటర్స్ :M/F, క్లీనింగ్‌బోయ్స్, పాత్రలోడ్స్, కౌంట్రీ కావలెను. రియల్ ఇండో పంజాబీ దాబా, Nr.GVMC, Opp. మేహుల్ హోటల్, వైజాగ్ ✆ 8688215700.

ప్రమిత ఇండియన్ ఆయిల్ పెట్రోలియంలో పనిచేయుటకు పంపకామ్/గర్ల్స్ 10th పాస్/డెయిలీ Age:18-23 శాలరీ 13500 to 15000. సూపర్‌వైజర్స్,